క్లుప్తంగా

మొక్కలను సంరక్షించాలి

సంతబొమ్మాళి: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ అన్నారు. మండలంలోని చిన్నతుంగాం గ్రామ పంచాయతీ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద గురువారం మొక్కలు నాటారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నతుంగాం సర్పంచ్ శిమ్మ గోవిందరావు, పంచాయతీ కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, కె.బి.శ్రీను రామదాసు, జి.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'జీడి పరిశ్రమలు వెంటనే తెరిపించాలి'

పలాస/కాశీబుగ్గ: జీడి వ్యాపారులు నెల రోజులు బంద్ ప్రకటించడం బాధాకరమని, తక్షణమే తెరిపించాలని కాష్యూ లేబర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు కోరారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లంబాల మధుసూదనరావును గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంద్ వలన 20 వేల నుంచి 25 వేల మంది ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షుడు అంబటి ఆనందరావు, గజ్జి బాలయ్య, చొక్కర ఈశ్వరరావు, కొవిరి దేవరాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

టెక్కలి: విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు పాటు పడాలని జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య సూచించారు. మండలంలోని సీతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠ్యాంశాలను స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జగనన్న గోరుముద్దను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలన్నారు. ఇదిలా ఉండగా విద్యార్థుల కోసం స్వయంగా బ్లాక్ బోర్డును కొనుగోలు చేశారు. ఆయనతో పాటు డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భారతి, పాఠశాల హెచ్‌ఎం ఎస్.వేణికుమారి, ఉపాధ్యాయులు ఆర్.గౌరీప్రసాద్, పి.అప్పారావు, వాసుదేవరావు, నరేష్, కోదండరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోలకు సన్మానం

టెక్కలి: మండలంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఇటీవల ఎంఈవోలుగా పదోన్నతులు పొందిన డి.తులసీరెడ్డి, డి.చిన్నారావులను మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులంతా గురువారం అభినందించారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బి.నారాయణరావు, రఘునాథరావు, జగ్గమ్మ, ఆదిశేషు, సూర్యాకాంతం, దివ్యవాణి, లక్ష్మి రామిరెడ్డి, వెంకటరమణ, రాజా, శ్యామలరావు, నీలయ్య, మాధవ పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వహించాలి

సోంపేట: గ్రామ వలంటీర్లు సక్రమంగా విధులు నిర్వహించాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండలంలో ఇటీవల నూతనంగా నియామకమైన గ్రామ వలంటీర్లకు మండల పరిషత్ కార్యాలయంలో నియామక పత్రాలు గురువారం అందజేశారు. సక్రమంగా సేవలు అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట

కంచిలి: విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని తలతంపర పంచాయతీ పరిధి కాళింగపుట్టుగ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో అమ్మఒడి ఉత్సవాలను ఎంఈవో–2 కె.చిట్టిబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, సర్పంచ్ జగబంధు దొళాయి, ఎంపీటీసీ సభ్యుడు బృందావన్ సాహు, వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జగజ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

కవిటి: స్వాతంత్య్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనితర సాధ్యమైన సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఆర్.బెలగాం సచివాలయంలో గురువారం బాబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.సూర్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ పి.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: కుల రహిత సమాజం కోసం కృషి చేసిన బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు అన్నారు. గురువారం జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఈవోపీఆర్డీ కె.రామారావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, మండల కన్వీనర్ పిట్ట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం: ధ్రువపత్రాలు అందజేస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి


ఇచ్ఛాపురం రూరల్: లబ్ధిదారురాలికి ధ్రువపత్రం అందజేస్తున్న ఎంపీపీ బోర పుష్ప


సోంపేట: మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్


కంచిలి: కొక్కిలిపుట్టుగలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

జగనన్న సురక్ష..
ప్రతి కుటుంబానికీ భరోసా


కవిటి: లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు


వజ్రపుకొత్తూరు రూరల్: ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయకులు


టెక్కలి: లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దువ్వాడ వాణి తదితరులు

- జోరుగా 'జగనన్న సురక్ష'

కవిటి: ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి కుటుంబానికీ భరోసా లభిస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలంలోని ఆర్.బెలగాం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: జగనన్న సురక్షతో సమస్యలు తక్షణమే పరిష్కారమవుతున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని గూడేం, పెద్దసాన పంచాయతీ పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పి.సంతోషమ్మ, ఎస్.అప్పలస్వామి, ఎల్.వనమమ్మ, కె.కామేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఎం.కిషోర్, ఎంపీటీసీలు ఆర్.బృందావతి, బి.కూర్మారావు, దువ్వాడ హైందవి, ప్రత్యేకాధికారి బి.రఘునాథరావు, తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, ఎంపీడీవో హెచ్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మందస: జగనన్న సురక్షతో అర్హులకు మేలు జరుగుతుందని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. మండలంలోని భేతాళపురంలో జగనన్న సురక్ష నిర్వహించారు. సర్పంచ్ మామిడి సింహాద్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, ఎంపీటీసీ సూరాడ వాసు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, డీటీ కె.విజయలక్ష్మి, బైపల్లి మోహనరావు, ఏపీవో బి.వి.హరికృష్ణ, ఏపీఎం గొడబ ప్రసాదరావు, డాక్టర్ వైఎస్సార్ హెచ్‌యూ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు బాడ జగన్నాయకులు, పులారి తవిటయ్య, టీపీ మాధురి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని కిష్టుపురం సచివాలయం, జర్జంగి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీవో కె.పణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.


వజ్రపుకొత్తూరు: మాట్లాడుతున్న పాలిన శ్రీనివాస్‌రావు


మందస: మాట్లాడుతున్న ఎంపీపీ డొక్కరి దానయ్య

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధి 4, 23 వార్డు సచివాలయం పరిధి బెల్లుపడ కాలనీ పాత ఎస్సీ హాస్టల్ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, కమిషనర్ ఎన్.రమేష్, వార్డు కౌన్సిలర్లు గువ్వాడ ప్రదీప్, సుగ్గు ప్రేమ్‌కుమార్, బచ్చు జగన్నాథం, నాయకులు ప్రకాశరావు పట్నాయక్, నీలాపు ఢిల్లి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష అని ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ అన్నారు. మండలంలోని ఈదుపురం, కీర్తిపురం పంచాయతీల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో వేర్వేరుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నర్తు వరప్రసాద్, వలపల రంజిత, తహసీల్దార్ పి.మీనా కుమారి, ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: సాంకేతికపరమైన సమస్యలు అధిగమించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొక్కిలిపుట్టుగ, బూరగాం సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష నిర్వహించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, తహసీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు సేవతి సాహు, భాగ్యవతి సాహు, బూరగాం, కొక్కిలిపుట్టుగ ఎంపీటీసీ సభ్యులు మద్దు ఢిల్లెమ్మ, నీలావతి దొళాయి, వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యుడు లడ్డుకేశవ పాత్రో, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు అనాధి దొళాయి, జేసీఎస్ కన్వీనర్ కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు చేకూరుతోందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని దేవునల్తాడలో జగనన్న సురక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మట్ట రవికృష్ణ, సర్పంచ్ టి.వరదరాజులు, ఎంపీటీసీ ఎస్.వెంకన్న, ఎంపీడీవో ఈశ్వరమ్మ, డీటి గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ సూచించారు. సోంపేట మేజర్ పంచాయతీలో సర్పంచ్ నగిరి ప్రభావతి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఎంపీటీసీ పాడుగు కామేష్, నాయకులు నర్తు జోగారావు, బొమ్మిడి ధర్మారావు, వైశ్యరాజు వెంకన్న, వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, పంచాయతీ ఈవో వరప్రసాద్, ఎంఎల్‌వో సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: ఉద్దాన జీడి రైతుల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, ప్రతిపక్ష నాయకులు మొసలి కన్నీరు కారుస్తూ దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. మండలంలోని చినవంకలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వడ్డి కరుణాకర్, తహసీల్దార్ బి.అప్పలస్వామి, ఈవోపీఆర్డీ తిరుమలరావు, ఉప సర్పంచ్ రెయ్యి శ్రీను, సాధికారత కమిటీ అధ్యక్షుడు పైని కేశవరావు, కన్వీనర్ బగాది శ్రీకాంత్, పార్టీ నాయకులు ఇరోతు హేమంత్, కె.ఢిల్లేశ్వరరావు, డి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
- కొత్తపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం


లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి తదితరులు

కోటబొమ్మాళి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని కొత్తపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి గడపకూ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కరించాలని అధికారులను కోరారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, మండల కో–ఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజాబాయ్, రైతు సమాఖ్య జిల్లా సభ్యుడు కవిటి రామరాజు, సర్పంచ్‌లు రాంపాత్రుని సావిత్రి, ఆర్.రంగారెడ్డి, ఆర్.శివారెడ్డి, నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు, సుంకరి జనార్దన, కింజరాపు అప్పన్న, బొనే ఎల్లయ్య, బొడ్డు వెంకటరమణ, కాల్ల సంజీవరావు, నేతింటి అప్పలస్వామి, బమ్మిడి గణపతి, ఎస్వీ రమణ, మెట్టు వాసు, పేడాడ విలాస్, హనుమంతు దాలయ్య, మక్క నారాయణరావు, అక్కురాడ సురేష్, ఎంపీటీసీలు బొడ్డు అప్పన్న, బగాది దివాకర్, పూజారి సత్యం, చుక్క లోకనాథం, జేసీఎస్ కన్వీనర్ గెడ్డవలస నాగభూషణరావు, బమ్మిడి శ్రీనివాస్, సింగూరు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: నియోజకవర్గంలో పలు సమస్యలు పరిష్కరించాలని దువ్వాడ వాణి టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డిని కోరారు. ఈ మేరకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలిసి పలు సమస్యలను విన్నవించారు. నియోజకవర్గంలో ఇటీవల చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం, జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారుల నుంచి వచ్చిన సమస్యలను విన్నవించారు.

జిల్లాకు ఎంపీ చేసిన మేలేంటి

- తొమ్మిది సంవత్సరాలుగా పనికొచ్చే పనులు ఏమైనా చేశారా..?
- మున్సిపల్ చైర్మన్ గిరిబాబు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు తదితరులు

కాశీబుగ్గ: జిల్లా అభివృద్ధికి ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన మేలేంటో చెప్పాలని పలాస–కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు ప్రశ్నించారు. పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఎంపీపై ప్రశ్నల వర్షం కురిపించారు. పలాస నియోజకవర్గంలో తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలకు పనికొచ్చే పని ఏమైనా చేశారా అని మండిపడ్డారు. పలాస రైల్వేస్టేషన్‌లో బెంచీలు తప్ప ఎంపీ ల్యాడ్స్ నిధులు ఏమేరకు కేటాయించారో చెప్పాలని ధ్వజమెత్తారు. మందస మండలం కమలాపురం గ్రామానికి రహదారి కోసం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ గ్రామానికి రహదారి తీసుకొచ్చారని తెలిపారు. నర్సిపురం గ్రామానికి రైల్వే బ్రిడ్జి పునరుద్ధరణ పనుల కోసం రైల్వే డీఆర్‌ఎంతో మాట్లడి ఒక సాధన కమిటీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎంతమంది ఏకమైనా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును ఏమీ చేయాలని ధ్వజమెత్తారు. ముందు మీ నియోజకవర్గాల్లో పనులు సక్రమంగా చేసుకోవాలని, పలాస వచ్చి మీరు చేసే తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని హెచ్చరించారు. మరోసారి ప్రజలను రెచ్చగొట్టే పనులు చేస్తే టీడీపీ నాయకులకు తగిన బుద్ధి చెబుతామన్నారు. మున్సిపల్ అధికార ప్రతినిధి శిష్టు గోపి మాట్లాడుతూ పలాసలో ఆక్రమణలు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సర్వే చేయిద్దాం రండి ఎక్కడ ఆక్రమణలు ఉన్నా తొలగిస్తామన్నారు. వారితో పాటు కౌన్సిలర్ గుజ్జు జోగారావు, ప్రభుత్వ విప్ శంకర్ పండా ఉన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరు

- ఇరిగేషన్ డీఈఈ రమణ


గ్రోయిన్ పనులు పరిశీలిస్తున్న డీఈఈ రమణ, ఈఈ పాణిగ్రహి

ఇచ్ఛాపురం రూరల్: బాహుదా నదిపై నూతనంగా నిర్మించిన కేశుపురం న్యూ గ్రోయిన్ వలన ఈదుపురం, కేశుపురం, బూర్జపాడు పంచాయతీలకు సంబంధించి ఖరీఫ్‌లో ప్రతి ఎకరాకూ సాగునీరు అందుతుందని ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఈఈ జీవీ రమణ అన్నారు. మండలంలోని ఈదుపురం బాహుదా నది వద్ద రూ.28 లక్షలతో నిర్మించిన గ్రోయిన్ పనులను గురువారం పర్యవేక్షించారు. పనులు నాణ్యవంతంగా ఉన్నాయని, సుమారు 12 వందల ఎకరాలకు ఈ గ్రోయిన్ ద్వారా సాగునీరు అందుతుందన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ ఈఈ మధుసూదన పాణిగ్రహి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజులు ఉన్నారు.

'ప్రతి ఇంటికీ తెలియజేయండి'


మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీరామమూర్తి

నందిగాం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కోసం వలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికీ తెలియజేయాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో శివప్రసాద్ ఆధ్వర్యంలో కొత్తగ్రహారం సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశం గురువారం నిర్వహించారు. అర్హత ఉండి వివిధ కారణాలతో పథకాలు పొందని వారిని గుర్తించి, జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోనేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పేరాడ ఆనందరావు, కొత్తగ్రహారం పంచాయతీ కార్యదర్శి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

'బెంతొరియాల సమస్యలు పరిష్కరించండి'


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సాయిరాజ్ తదితరులు

కంచిలి: బెంతొరియా సామాజిక వర్గానికి వివిధ ధ్రువపత్రాల జారీ విషయంలో కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌ను కలెక్టర్ చాంబర్‌లో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. జగనన్న సురక్ష యాప్‌లో బెంతొరియాలకు టోకెన్స్ జారీ చేసేందుకు అధికారులకు ఆదేశించాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బెంతొరియా నేతలు రజనీకుమార్ దొళాయి, దేవరాజ్ సాహు, మోహన్‌సాహు, శివ బిసాయి, జగదీష్ బిసాయి, సంతోష్ సాహు, బొరివంక సర్పంచ్ శ్రీరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొళిగాం, కీర్తిపురం, పాయితారి గ్రామాల్లో ఉండే ముండల కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని సాయిరాజు అన్నారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఆయనతో పాటు ముండల సంక్షేమ సంఘం సభ్యులు అరుణ్‌కుమార్ ముండల, సుధీర్ ముండల, శంకర్ ముండల, శివ ముండల, బాలాజీ ముండలలు ఉన్నారు.

కుక్కలకు యాంటీ రేబీస్ టీకాలు


మందస: కుక్కలకు టీకాలు వేస్తున్న డాక్టర్ శ్రీకాంత్


టెక్కలి: టీకాలు వేస్తున్న ఏడీ రఘునాథరావు

మందస: మండలంలోని హరిపురం, మందసల్లో వరల్డ్ జునోసిస్ డే గురువారం జరిగింది. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమాభారతిలు మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పెంపుడు జంతువులకు యాంటీ రేబీస్ టీకాలను వేశారు. కార్యక్రమంలో సిబ్బంది నల్ల ధర్మేంద్ర, సీహెచ్ ప్రసన్న, బాలకృష్ణ, సంతోషి, హరికృష్ణ, నిత్యానంద్, భాస్కర్, నేతాజీ, తిరుపతి పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక వెటర్నరీ ఆస్పత్రిలో పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాధి నివారణా టీకాలను ఏడీ మంద జగన్నాథం ఆధ్వర్యంలో వేశారు. జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.పణీంద్రకుమార్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, కురుడు, నిమ్మాడ పశు వైద్యులు లఖినేని కిరణ్‌కుమార్, వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా పలాస ఏరియా వెటర్నరీ ఆస్పత్రిలో కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేశారు. సహాయ సంచాలకుడు డాక్టర్ పోతనపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు భానుమతి, డాక్టర్ సంతోషి, ఎల్‌ఎస్‌ఏ కల్యాణ్, ఏవీహెచ్ పలాస సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: పెంపుడు జంతువులకు సకాలంలో వ్యాక్సిన్లు వేయాలని పశు సంవర్ధక శాఖ ఏడీ రఘునాథరావు సూచించారు. ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక పశు సంవర్ధక శాఖ ఆస్పత్రిలో 132 కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎస్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంపై అపోహలు వీడండి


రక్తదానం చేస్తున్న యువకులు

వజ్రపుకొత్తూరు: రక్తదానం చేసే విషయంలో యువత అపోహలు వీడాలని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఉద్దానం హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు కీలు విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని పీఎంపురం గ్రామంలో ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ప్రతినిధులు మెగా రక్తదాన శిబిరం గురువారం నిర్వహించారు. 25 మంది వరకు రక్తదానం చేయడంతో వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.వసంతరావు, గ్రామ పెద్దలు గొరకల విశ్వనాథం, కె.గోపాల్, జి.రామారావు, వసంతులు, సొసైటీ ప్రతినిధుల తిరుపతిరావు, రాహుల్, పాపారావు, హిమగిరి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కుళాయిలు ప్రారంభం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 13వ వార్డు ఫిష్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిని మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు బుధవారం ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం గడప గడపకూ కార్యక్రమంలో మంచినీటి సమస్య ఉందని చెప్పడంతో మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్, ఇంజినీరింగ్ సెక్షన్ అంతా కలిసి తక్షణమే కుళాయిలకు కనెక్షన్ ఇచ్చి కుళాయిలు ఏర్పాటు చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.